మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

**మహిళా ఉద్యోగులకు ఎస్పీ జానకి సూచన , ఎస్‌వీఎస్ దవాఖాన ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ చెకప్**



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త:** మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని మహబూబ్‌గర్ ఎస్పీజానకి ధరావత్ సూచించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కవాతు మైదానంలో ఎస్‌వీఎస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షల అనంతరం వ్యక్తిగత వైద్య సూచనలు, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా పోలీస్ ఉద్యోగుల కష్టాలను అర్థం చేసుకుని, వారికోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "మహిళా పోలీసులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మెరుగైన సేవలు అందించగలుగుతారు" అని పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతల మధ్య మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను గుర్తించి, వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమం ద్వారా 120 మంది మహిళా పోలీస్ ఉద్యోగులు ఉచిత ఆరోగ్య పరీక్షల సేవలను అందుకున్నారు. పోలీస్ శాఖ నుండి మహిళా సిబ్బందికి ఇలాంటి వైద్య సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమెన్ సబ్ ఇన్స్పెక్టర్స్ సుజాత, వసంత, శ్వేత, ఇందిరా ఇతర మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటితో

# సొంతింటి కల..

**ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు**

**ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**



ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:** దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. అల్లిపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులు చందన జంగమ్మ నాగమ్మ ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఆనాడు ఇళ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. కూడు, గూడు, గుడ్డ, నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని, పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కలలు సహకారం అవుతున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ పేదలకు డబుల్ బెడ్ రూములు ఆశ చూపించి, వారి ఆశలను అడియాశలు చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రణాళిక పద్ధతిగా అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షలు ఆరోగ్య ఖర్చులకు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజ వర్ధన్ రెడ్డి ,మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, డైరెక్టర్ ఎం.వెంకటస్వామి, మాజీ సర్పంచులు అవంతి శంకర్, తిరుపతయ్య, అమృత్ రెడ్డి, నాయకులు వివేక్ రెడ్డి,గోవిందు రామకృష్ణ, శేఖర్, భగవంత్ గౌడ్, కత్తె ఈశ్వర్, ముక్తార్, బాల పేరు, తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై

# చర్యలు తీసుకుంటాం

**- భూత్పూర్ తహసీల్దార్ జయలక్ష్మి**



తహసీల్దార్ జయలక్ష్మి

**భూత్పూర్,మార్చి7,ప్రభాతవార్త :** భూత్పూర్ రూరల్,పట్టణ పరిధిలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జయలక్ష్మి అన్నారు. ఇటీవల భూత్పూర్ తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జయలక్ష్మి శుక్రవారం తన కార్యా లయంలో 'ప్రభాతవార్త' ప్రతినిధి తో మాట్లాడుతూ తమ పరిధిలో ఇసుక ఫిల్టర్లు, డంప్‌లు,రీచ్‌లున్నట్లు తనదృష్టికి రాలేదని, ఎవరైన తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థుల ఆదాయ,స్థానిక ధృవపత్రాల జారీలో ఎలాంటి జాప్యం జరగకుండా సత్వరం జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.బర్త్ సర్టిఫికేట్ జారీ చేసే అధికారం ఆర్డీఓకు ఉందని,స్థానికంగా తమ కార్యాలయం నుంచి వివరాల సేకరణతో ఆర్డీఓకు పంపుతామని,జారీ మాత్రం ఆర్డీఓ చేస్తారని చెప్పారు.ధరణి పోర్టల్‌లో స్లాట్ నమోదు చేసుకుంటే సరైన ఆధారాలుంటే ఒకటి,రెండు గుంటలకు కూడా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు.మండలంలో మొత్తం 12వేల 832రేషన్‌కార్డులున్నాయని,ఇందులో 928కార్డులు అంత్యోదయ కార్డులు కాగా,26అన్నపూర్ణవి కాగా,11వేల 878కార్డులు బీపీఎల్ ఎపిక్ కార్డులని చెప్పారు.ప్రభుత్వం గతేడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో తీసుకున్న వివిధ పథకాలకు సంబంధించి ముఖ్యంగా కొత్త రేషన్‌కార్డులు,కార్డుల్లో కొత్తవారిని చేర్చడం,కార్డుల్లో పేర్లు తొలగించడం వంటివి మీ సేవ ద్వారా చేపట్టవచ్చని తెలిపారు.ప్రజాపాలనలో బీపీఎల్ ఎపిక్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు కొత్త రేషన్ కార్డుల తయారీ ప్రక్రియ కొనసాగుతోందని తహసీల్దార్ జయలక్ష్మి స్పష్టం చేశారు.

## గోపాల్ దిన్నె రిజర్వాయర్‌కు

# కేఎల్ఐ సాగునీరు

- భీమా జూరాల కాలువ వెంట ఉన్న
- ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు
- సంవత్సరంలో సింగోటం రిజర్వాయర్ నుండి గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌కు లింకు కెనాల్
- మంత్రి జూపల్లి కృష్ణారావు



కల్వరాల సమీపంలో ఉన్న భీమా కాలువను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, మార్చి 7 ప్రభాతవార్త :** వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేటందు కోసం జూరాల, కెఎల్ఐ రంగసముద్రం ద్వారా సాగునీటిని రైతులకు అందుబాటులో ఉంచే విధంగా ప్రయత్నం కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం వీపనగండ్ల మండలంలోని కల్వరాల సమీపంలోని భీమా కాలువ ద్వారా సాగునీరు గోపాల్‌దిన్నె రిజర్వాయర్ కు విడుదల చేయడానికి ఏ రకమైనటువంటి అవకాశాలు ఉన్నాయని ఆయన కాలువ వెంట వెళ్లి పరిశీలించారు. అయితే పసుపుల రిజర్వాయర్ నుండి కేఎల్ఐ సాగునీరు రంగసముద్రం రిజర్వాయర్‌కు శుక్రవారం నాడు విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ భీమా జూరాల కాలువ వెంట ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు తక్కువ అని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాంటివారు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా సింగోటం రిజర్వాయర్ నుండి గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌కు లింకు కెనాల్ సంవత్సరం నర లోపట పూర్తి చేయడానికి ప్రభుత్వం అనుమతులు తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఇప్పటికీ ప్రభుత్వం కొన్ని పనులు మొదలు పెట్టకపోవడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే ఈ గతి పట్టిందని ప్రభుత్వ పథకాలు ఏవి కూడా అమలు చేయడానికి ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత కేసిఆర్ ప్రభుత్వాన్ని అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీపనగండ్ల చిన్నంబావి మండలాలకు కూడా సాగునీరు గోపాల్‌దిన్నె రిజర్వాయర్ ద్వారా అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని రైతుల పంటలు ఎండిపోకుండా తీసుకునే బాధ్యత నాది అని ఆయన రైతులకు హామీ ఇచ్చారు అయితే రంగసముద్రం నుండి భీమా లో లెవెల్ కెనాల్ ద్వారా వస్తున్న సాగునీరు కల్వరాల్ల సమీపంలో వర్షాకాలంలో కాలువ తెగిపోయిన తూము ఏర్పాటు చేసి గోపాల్‌దిన్నె రిజర్వాయర్లకు నీళ్ల వదిలి అక్కడినుండి చిన్నంబాయి ప్రాంతానికి సాగునీరు తీసుకుపోయే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన రైతులతో తెలిపారు. అంతేగాక వీపనగండ్ల, సంపత్ రావు పల్లి సంగినేనిపల్లి ఇతర చివరి ఆయకట్టి రైతులకు కూడా ఎలాంటి నష్టం జరగకుండా తూము ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన రైతులకు సూచించారు. నాగర్‌కర్నూల్ టూరిజం ప్రతినిధి కల్వరాల నరసింహ ,కల్వరాల రైతులు ఉన్నారు. అనంతరం గ్రామంలో రైతులతో సమావేశమై వివిధ అంశాలు తెలుసుకొని మాట్లాడారు.

## ఆ ప్రాంతాల్లో

# మృతదేహాలు ?

- 12ప్రదేశాలను గుర్తించిన కేడవర్ డాగ్స్
- 110మందితో టన్నెల్‌లోకి లోకో మోటార్ ట్రైన్
- 14వ రోజూ దొరకనీ కార్మికుల జాడ



డాగ్స్‌తో టన్నెల్‌లోకి వెళ్తున్న బృందం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి మార్చి7, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 14వరోజు ఖచ్చితమైన ఆచూకీ లభించకపోవడంతో మరింత ఆందోళన నెలకొన్నది. ఉదయం 11.25 గంటలకు నలుగురు సభ్యులతో కూడిన అన్వి రోబోటిక్ నిపుణుల బృందం టన్నెల్‌లోకి వెళ్లారు. రోబోటిక్ నిపుణులతోపాటు వెళుతున్న ఐ.ఐ.టి. మద్రాస్ ప్రొఫెసర్ టన్నెల్ లోపల ఇప్పటికే కనిపించకుండా పోయిన కూలీలను అన్వేషిస్తున్న క్యాడవర్ శునకాలు గురువారం ఒకసారి టన్నెల్ లోపల పరిసరాలను పరిశీలించి వచ్చిన రోబోటిక్ నిపుణులు, ఐ.ఐ.టి మద్రాస్ ప్రొఫెసర్ మరోమారు పరిస్థితులను గమనించి రోబోల సాయం



డాగ్స్‌తో టన్నెల్‌లోకి వెళ్తున్న బృందం

తీసుకున్నారు. అన్వీ రోబోటిక్ హైదారాబాద్ బృందం బయట ఉండి ఎప్పటికప్పుడు మొబైల్ ద్వారా సమాచారం తెలుసుకొని పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన సహకారం అందిస్తున్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్‌కుమార్ టన్నెల్ లోపల బ్యాటరీ సమస్య, రోజ్ కట్టర్ అవసరమని సంక్షిప్త సమాచారం అందిన వెంటనే డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్‌లోకో మోటర్‌లో పంపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

### 12 ప్రదేశాలు గుర్తింపు

ఎస్.ఎల్.బి.సి టన్నెల్‌లో కార్మికుల అన్వేషణకు ఉదయాన్నే 7.15 గంటలకు టన్నెల్‌లోకి బయలుదేరారు. క్యాడవర్ డాగ్స్ బృందం, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలతో పాటు తవ్వేందుకు అవసరమైన అన్నిసామగ్రితో 110మందిని తీసుకొని లోకో మోటర్ పర్యవేక్షణకు డోగ్రా రెజిమెంట్ వెళ్లారు. క్యాడవర్ శునకాలు 15ఫీట్ల లోపల మృతదేహాలు మానవుల ఆనవాళ్లు ఉన్నా గుర్తించగలగటం వీటి ప్రత్యేకత. అన్వేషణ అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు టన్నెల్ నుండి తిరిగి బయటకు వచ్చాయి. కేరళ నుంచి తీసుకొచ్చిన కేడవర్ జాగిళాలు 12 ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అక్కడ మృతదేహాలు ఉన్నట్లు రెస్క్యూ బృందం భావిస్తున్నది. అయితే గతంలో ఎన్డీఆర్ఐ గుర్తించిన ప్రదేశాలనే కేడవర్ డాగ్స్ కూడా గుర్తించినట్లు చెబుతున్నారు.

## అనధికార లే ఔట్లు క్రమభద్దీకరణ

# రాయితీ పొందండి

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**




అధికారుల సమావేశంలో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల,మార్చి7 ప్రభాతవార్త:**అనధికార లే ఔట్ల ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ, అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి లేఔట్‌ల క్రమబద్ధీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కొరకు జిల్లాలో మొత్తం 46,739 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది, ఇందులో 14,241 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎల్1 అధికారులు పరిశీలించి సక్రమంగా ఉన్నందున డబ్బులు కట్టెందుకు కోరడం జరిగిందన్నారు.ఇందులో ఇప్పటివరకు 254 మంది మాత్రమే డబ్బులు కట్టగా మిగతావారు కట్టాల్సి ఉందని తెలిపారు.మార్చి31వ తేదీవరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే వీరికి చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉన్నందున, వెంటనే సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అందరితో డబ్బులు కట్టించే విధంగా చూడాలన్నారు. వివాదాలు లేని భూములను ఎల్ 1 అధికారి ఒక్కరు మాత్రమే పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ భూములు, బఫర్ జోన్లలో ఉన్న భూములను ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 అధికారులైన రెవెన్యూ, పంచాయతీ సెక్రెటరీ, ఏఈ లు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. వివాదాలు లేని ప్లాట్లకు పరిశీలన అనంతరం వారం రోజులలో రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 రాయితీ పొందే విధంగా మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్రమబద్ధీకరణ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం టు

# ఐపీఎస్




- పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు
- అమ్మాయిలు సోషల్ మీడియాబారిన పడొద్దు
- లక్ష్యంతో ముందుకెళ్తే ఏదైనా సాధ్యమే..
- నన్ను మా అన్నతో సమానంగా చదివించారు..
- మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ బాస్ జానకీ ధరావత్
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వార్త కథనం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7, ప్రభాతవార్త:** ఆమె అందరిలా కార్పొరేట్‌లో విద్యాభ్యాసం చేయలేదు..తల్లిదండ్రులు కూడా పెద్ద పెద్ద చదువులు చదవలేదు..ఒక చిన్న చికెన్ షాప్ కొనసాగిస్తూ తమ ముగ్గురు పిల్లలను చదివించారు..కానీ తాను చిన్నప్పటి నుంచే పెద్ద పెద్ద ఆఫీసర్లను చూస్తూ వచ్చింది..ఎలాగైనా తాను ఒక పెద్ద ఆఫీసర్‌గా కావాలని అనుకున్నది.. సాధించే వరకు విశ్రమించలేదు.. ఆ దిశగా ప్రయత్నం వదల్లేదు.. గురుకులంలో చదివి..ఐపీఎస్ వరకు ఎదిగిన మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ధరావత్‌పై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వార్త ప్రత్యేక కథనం.

### విద్యాభ్యాసం..


నేను పదో తరగతి వరకు కోదాడలోని గురుకులంలో విద్యను చదివాను. అనంతరం ఇంటర్ గుంటూరులో, ఇంజినీరింగ్ ఓయులో పూర్తి చేశాను. చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయాలనే భావన ఎక్కువ గా ఉండేది. సివిల్ సర్వీసెస్‌లో రాణించాలనుకున్న. పోలీస్ అధికారి కావాలని అనుకున్నాను. ఆ దిశగా అడుగులు వేశాను. నాకు ఇంట్లో అంతా సహకారం అందించారు. పట్టుదలతో సక్సెస్ అయ్యాను. ఫస్ట్ పోస్టింగ్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజమండ్రిలో పొందానుజ

### ఎలా స్ఫూర్తి పొందారు..

నేను పాఠశాల దశ నుంచే పెద్ద ఉద్యోగం కొట్టాలనే అనుకున్నా. పాఠశాల, కళాశాలకు ఎవరైనా అధికారులు వస్తే వాళ్లలా

– మిగతా3లో..

### కుటుంబ నేపథ్యం..




మా సొంతఊరు సూర్యాపేట జిల్లా కోదాడ. అమ్మా నాన్నల పేర్లు ఉష, పాండు. నాకు ఒక అన్న,ఒక చెల్లెలు ఉన్నారు. తండ్రి చికెన్ షాప్ నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. తల్లిదండ్రులు పెద్దగా చదువుకోలేదు. అయితేనేం మమ్మల్ని బాగా చదివించి పెద్ద ఆఫీసర్లను చేయాలని భావించి చదివించారు. నన్ను, చెల్లిని కూడా మా అన్నతో సమానంగా చదివించారు. మా అమ్మా నాన్న మమ్మల్ని ఏనాడు ఆడ,మగ అనే బేధంతో చూడలేదు. ముగ్గురిని సమానంగా పెంచారు. అన్నింట్లోనూ సమానంగా ముందుకు నడిపించారు. ఆ విషయంలో మేమంతా చాలా అదృష్టవంతులం. మా సారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. నాకు ఒక పాప ఉన్నది. తాను 8వ తరగతి చదువుతున్నది.

# మహిళా సాధికారిత దిశగా ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్

**నారాయణ పేట టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :** మహిళా సాధికారిత దిశగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రాలలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ, శనివారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పండగ వాతావరణంలో చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ మహిళకు



హాజరైన మహిళలు

వ్యక్తిగత, కుటుంబ జీవితం ఉంటుందని, ఉద్యోగ పరంగా చాలామంది మహిళలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒక మహిళకు మరో మహిళే సపోర్ట్ చేయాలన్నారు. మహిళలంతా చైతన్యమై ఏదైనా అవసరం కలిగిన మహిళకు సాయం అందించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని కేవలం రెండు రోజులే కాకుండా నిత్యం చేసుకోవాలన్నారు. ఇతర జిల్లాల మహిళలకు మనం స్ఫూర్తిగా నిలవాలని



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి మహిళా అధికారులు పురుషులతో సమానంగా కృషి చేయాలన్నారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. అమ్మతో పోల్చే దేశం మన భారత దేశం భారత మాత అని ఓ తల్లి పేరిట పోల్చే దేశం మనది అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి తాను రావడం ఆనందంగా ఉందని అభిప్రాయ పడ్డారు. జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి ( కలెక్టర్)తో పాటు ఆర్టీవో, జెడ్పీ సీ ఈ ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, కలెక్టరేట్ ఏ ఓ, డీ డబ్ల్యు ఓ, ఇలా జిల్లా అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే నారాయణపేటలో జరుగుతున్నట్లు లేదని, హైద్రాబాద్ రవీంద్ర భారతిలో జరుగుతున్న అనుభూతి తనకు కలుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తోందని చెప్పారు. రాజకీయంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కావాలని, రాజ్యసభ,6 చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని కోరుకునే వాళ్లల్లో తాను ఒకడిని అన్నారు. జిల్లాలోని మహిళలందరికీ తాను ఒక సోదరుడిలా అండగా ఉంటానని భరోసా ఇస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో పాటు జిల్లా స్థాయి మహిళా అధికారులను అందరిని ఆయన శాలువా తో సన్మానించారు. అలాగే మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారినిలకు కలెక్టర్, ఎమ్మెల్యే

–మిగతా3లో..

### ప్రభుత్వ నిబంధనల మేరకు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు

**ఆత్మకూరు,మార్చి7 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించేటు వంటి నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు కొనసాగించాలని ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపాదు అన్నారు. శుక్రవారం రోజు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఎంపీడీఓ శ్రీపాదు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని దేవరపల్లి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా ఎంపికచేసిన నేపథ్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఆశయం నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటుగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు తులసిరామ్ యాదవ్,ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇంటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

**ఆత్మకూరు, మార్చి 7 (ప్రభాతవార్త):** గత నెల రోజులుగా ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు పట్ల ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో మూలమళ్ల గ్రామానికి చెందిన గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు నిర్వాహకులు శ్యాంసుందర్ కు శుక్రవారం రోజు గ్రామస్తులు 50 వేల రూపాయల విరాళాన్ని సేకరించి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పోలీసు అధికారులు సూచిస్తున్నటువంటి నిబంధనల మేరకు ఆయా గ్రామాలలో దొంగతనాలను అరికట్టేందుకుగాను సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో దోహదపడతాయని ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని పలువురు గ్రామస్తులు పేర్కొని విరాళాలు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమన్న, యుగంధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సురేందర్ తదితరులతో పాటుగా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.


సీసీ కెమెరాలు ఏర్పాటుకై 50వేల రూపాయల విరాళం అందజేస్తున్న గ్రామస్తులు

## ఎంఆర్సీ పాఠశాలలో ఘనంగా యానివర్స్ డే

**వీపనగండ్ల, మార్చి 7 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు సామాజిక ఆలోచనలను పెంపొందించుకోవడం వల్లనే సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి అవకాశం ఉంటుందని వీపనగండ్ల ఎస్సై కె.రాణి అన్నారు. పాఠశాల యానివర్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పాటలు క్రీడలతో అలరించి ఎంతో ఆనందంగా యానివర్స్ డే ను జరుపుకున్నారు. ఈ యానివర్స్ డే కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్ల కు అలవాటు పడి వారు విద్యకు దూరమవుతున్నారని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఉపాధ్యాయుల నుండి స్ఫూర్తి పొందుతూ వారు చెప్పినటువంటి పాఠ్యాంశాలను శ్రద్ధగా విని వాటిని శ్రద్ధ శక్తితో చదివినప్పుడే జ్ఞాపకశక్తి పెరుగుతుందని అంతేగాక భవిష్యత్తు తరాలకు మంచి విద్యార్థులుగా స్ఫూర్తినివ్వడానికి ఉపయోగపడతారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ ప్రధానోపాధ్యాయురాలు సాయిలత వారి స్టాఫ్ వి.రంజిత్ గౌడ్,భారతి,దేవేంద్ర ,రవికుమార్ తోపాటు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ,టీచర్స్ , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నట్లు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు.


ఎస్సై కె రాణిని సన్మానిస్తున్న ఉపధ్యాయ బృందం

## గ్రామీణ స్థానిక సమస్యలపై సిపిఎం శంఖారావం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల ఎండి జబ్బార్

**వీపనగండ్ల, మార్చి 7 ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గోపాల్‌దిన్నె గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ బాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలు ఏవైతే ఉన్నాయో వాటిని పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గ్రామాలలో నిరుపేదలకు ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రకటించిన నేటికీ అవి అర్హులకు అందలేదని ఆయన తెలిపారు. అదేవిధంగా 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన అది అమలుకు నోచుకోలేదని అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో క్రీడా ప్రాంగణాలు మురుగునీటి కాలువలు సైడ్ డ్రస్సులు లేకపోవడం వల్ల రోడ్ల పోటీ మురుగునీరు ప్రవహించి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వీటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలో నిరంజన్ యాదవ్ ,శేఖర్ రెడ్డి, వెంకట్ స్వామి, పెబ్బేరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెద్ద కాజా తదితరులు ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.


స్థానిక సమస్యలు పరిష్కరించాలని నిరాహారదీక్ష చేస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు

## ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

**ఉప్పునుంతల, మార్చి 7 ప్రభాతవార్త :** మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు చాత్రోపాపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల చదివిన విద్యార్థులు కలెక్టర్‌గా 8వ తరగతి చదువుతున్న సంధ్య వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఏడో తరగతికి చెందిన వసంత, మండల విద్యాధికారిగా 8 వ తరగతి చదువుతున్న మన శ్రీ, పాఠశాల హెచ్‌ఎంగా 8వ తరగతి చదువుతున్న ప్రణతితోపాటు 32 విద్యార్థులు చాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు అందిస్తున్న బోధన పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విద్యార్థులు తమకు తామే పరిపాలించుకోవడం, బోధించుకోవడం జరుగుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ఏకాగ్రతతో, పట్టుదలతో దృఢ సంకల్పంతో విద్యను అభ్యసించుటకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తన నిజ జీవితంలో అన్వయించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటాయని తద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగి మానవత విలువలు కలిగిన సమాజంగా మారుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఓ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం జక్కా రామస్వామి, కమల, వసంత్ కుమార్, శ్రీనివాస్, గోపి, పద్మ తదితరులు పాల్గొన్నారు .


తాడురు పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్‌కు బదులుగా

# యూడీఐడీ కార్డును కేటాయించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశాలు

**గద్వాల, మార్చి 7 ప్రభాతవార్త :** సదరం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి దివ్యాంగునికి సదరం సర్టిఫికెట్ కు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి యూడీఐడీ కార్డును కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దివ్యాంగులకు యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు యూడీఐడి జారీ విధానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి, విద్య, పెన్షన్ల కోసం దేశవ్యాప్తంగా ప్రయోజనం పొందే విధంగా సదరం సర్టిఫికెట్ కు బదులు యూనిక్ డిజేబులిటీ ఐడీ కార్డును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మార్చి 2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి యుడిఐడి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంతకు ముందు సదరం క్యాంపుల ద్వారా 7 రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయబడేవని అన్నారు. ఇకనుండి సదరం బదులు యూడిఐడి పోర్టల్‌లో లబ్దిదారులు స్వయంగా గానీ, లేదా మీ సేవ కేంద్రాల ద్వారా గానీ వారి పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. లేదా స్వయంగా ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికేట్ ఉన్న దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్, ఇతర ప్రయోజనాలను రాష్ట్రంలో యధావిధిగా పొందగలుగుతారని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరి అని తెలిపారు. మార్చి 1, 2025 నుండి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు యూడీఐడీ పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై సదరం సర్టిఫికేట్ జారీ చేయబోరని తెలియజేశారు. తాత్కాలిక అంగ వైకల్యము ఉన్న దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకునేటప్పుడు కచ్చితంగా యూడీఐడీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు, యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు సమర్థవంతంగా సేవలను అందించినట్లయితే అర్హులైన ప్రతి దివ్యాంగుడు ప్రభుత్వ పథకాలను సులభంగా పొందేందుకు యూడీఐడీ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో ఎంపీడీఓలు, ఎంపీయం లు దివ్యాంగులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి.డబ్ల్యూ.ఓ. సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఇందిర, ఇంచార్జ్ డిపిఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, ఏపీఎంలు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు


అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ సంతోష్

## జిల్లాలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయండి

**గద్వాల, మార్చి 7 ప్రభాతవార్త :** జిల్లాలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా లేబర్ టర్న్ఔట్, ఇంజనీరింగ్ పనులు, మెటీరియల్ కంపోనెంట్ తదితర అంశాలను సమీక్షించి, ఆయా పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం సాగు సీజన్ కాకపోవడం, వేసవి తీవ్రంగా ఉండడం కారణంగా గ్రామాల్లో కూలీల అందుబాటు ఎక్కువగా ఉంటుందని, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలకు వెళ్లి కూలీలను చైతన్యవంతం చేసి ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఎంపీడీఓ లు గ్రామ పంచాయతీ వారీగా లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉన్న, మెటీరియల్ కంపోనెంట్ అధికంగా ఉన్న పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళికాబద్ధంగా లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను, కంప్యూటరైజ్ చేయాల్సినవి, పూర్తయినవి, పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ అత్యధిక ప్రాధాన్యతతో పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రతి రోజు గ్రామాల వారీగా పనుల పర్యవేక్షణ జరుగుతూ ఉండాలని, మండల స్థాయి అధికారులు అందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. పనుల అమలులో పారదర్శకత ఉండేలా చూసి, కూలీల వేతన చెల్లింపులు వాయిదా పడకుండా వందశాతం సకాలంలో జరగాలని స్పష్టంగా సూచించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని, పనుల పురోగతిని స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పనుల అమలు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా లేకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇంచార్జ్ డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, డీఈలు, ఏపీఎంలు, ఏఈలు, ఈసీలు తదితర అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**అమరచింత, మార్చి 7 ప్రభాతవార్త :** మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ అజయ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండలంలోని చంద్రప్ప తాండలో గిరిజనలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మిర్చి పంటలు వేసుకున్న రైతులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మిర్చి రైతులు అప్పులు చేసి మిర్చి పండిస్తే గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు అప్పులపాలు అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ట్రైబల్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన తండా సొంత గ్రామపంచాయతీ బిల్డింగ్ లేకపోవడం బాధాకరమని ఇప్పటికైనా అధికారులు వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయం బిల్డింగ్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన తండాలో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరిస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. చంద్రప్ప తాండల పరిధిలోని తండాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తాండాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. గిరిజన తండాలలో సమస్యలను పరిష్కరించకుంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ ,రవి నాయక్ ,రాఘవ, వెంకటేష్ ,పుల్య నాయక్ ,హరియ నాయక్ ,లింగ నాయక్ ,తిరుపతి ,రమేష్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.


అమరచింత మండలంలోని చంద్రప్ప తాండ లో మిర్చి రైతుల తో మాట్లాడుతున్న నాయకులు

## ఎస్సీ రిజర్వేషన్ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ

**ఆత్మకూరు,మార్చి7 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణాన్ని ఎస్సీ రిజర్వేషన్‌గా ఏర్పాటుచేయాలని గత నాలుగు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న సంతకాల సేకరణలో భాగంగా శుక్రవారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్‌గా కొనసాగించాలని అదేవిధంగా పట్టణంలోని రెండు మున్సిపల్ వార్డులను ఎస్సీ రిజర్వేషన్ గా ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సిద్ధించినప్పటి నుండి ఆత్మకూరు పట్టణ పంచాయతీని గానీ, మేజర్ పంచాయతీని గానీ ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్‌గా చేయలేదని ప్రస్తుతం ఆత్మకూర్ పట్టణంలో దాదాపు 2000 పైచిలుకు ఎస్సీ ఓటర్లు ఉన్న నేపథ్యంలో పట్టణంలోని రెండు వార్డులతో పాటుగా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కూడా ఎస్సీ రిజర్వేషన్ గా ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణలో ఒక భాగంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకట నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీక్, చెన్నయ్య తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


సంతకాల సేకరణ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## రాజీమార్గంతోనే కేసులు పరిష్కారం : జిల్లా న్యాయ సేవాధికార చైర్మన్

**గద్వాల, మార్చి 7 ప్రభాతవార్త :** కక్షిదారులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడం లోక్ అదాలత్ తోనే సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. కుశ అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు గద్వాల, అల్లంపూర్ న్యాయస్థానాలలో జాతీయ కథలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య తగాదాలు భూ సమస్యలు గృహహింస డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ బౌన్స్ ఇన్సూరెన్స్ తదితర రాజీ పడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలతో పరిష్కరించుకోవచ్చని సూచించారు. గత లోక్ అదాలత్‌లో జిల్లాలో 7000 పైగా కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కక్షి దారుల సమయం కోర్టు ఫీజులను ఆదా చేసుకునేందుకు ఇది మంచి అవకాశం అన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

**అమరచింత, మార్చి 7 ప్రభాతవార్త :** అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్ మాట్లాడుతూ, పామిరెడ్డి పల్లె గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటుచేసిన తాగునీటి వాటర్ ట్యాంకు శిథిల వ్యవస్థలో ఉన్నదని వెంటనే వాటర్ ట్యాంకులు తొలగించి నూతన వాటర్ ట్యాంక్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని దోమలు ఈగల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే అధికారులు సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న దేవాలయం నుండి నర్వకు వెళ్లే దారిలో ముళ్ళకంప రోడ్డును వేయాలని అలాగే రోడ్డు కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఆసరా, పెన్షన్లు పామిరెడ్డి పల్లె గ్రామంలో కాకుండా అమరచింతలో పోస్ట్ ఆఫీసులో పెన్షన్ ఇస్తున్నారని అనేక మంది వృద్ధులు అమరచింతకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వృద్యాప పెన్షన్లు పామిరెడ్డి పల్లె గ్రామంలోనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఆయన అన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శికి సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు.


గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

### ఎల్ఆర్ఎస్ బంపర్

## ఆఫర్‌ను వినియోగించుకోండి

### మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

**పెబ్బేరు,మార్చి7 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణ, గ్రామాల ప్రజలు పట్టణంలోని వివిధ వెంచర్ లో కలిగి ఉన్న ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ వేయి రూపాయల అమోంట్ ఎవరైతే చెల్లించి ఉన్నారో వారు మరల ఎల్ఆర్ఎస్ సర్వే అనంతరం వచ్చిన పేమెంటును మీసేవలో ఈనెల 31వరకు 25 డిస్కౌంట్‌తో మీ సేవలో గాని లేదా నేరుగా మున్సిపల్ ఆఫీస్‌లో అయినా చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోగలరని పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలియజేశారు.



## వెల్టూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ఉప్పునుంతల, మార్చి 7 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎన్నో రోజుల నుంచి సిసి రోడ్డు కావాలని కాలనీ వాసులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ నిధులతో సీసీ రోడ్లను మంజూరు చేయడంతో శుక్రవారం మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రెడ్డిరెడ్డి రంగారెడ్డితో పాటు ఎస్సీ కాలనీ వాసులు రాజమౌళి, శ్రీను, బాలయ్య, గుద్దటి బాలరాజు, వెంకటయ్య, శేఖర్, చిన్న సాయమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది లాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

**మక్తల్,మార్చి7 ప్రభాతవార్త:** మక్తల్‌మండలంలోని కాచ్‌వార్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను చక్కగా బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ ఎం నిర్మల, ఉపాధ్యాయురాలు అనిత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల

**ఉప్పునుంతల,మార్చి7 ప్రభాతవార్త:** మండలంలోని అయ్యవారిపల్లిలో నేడు జరగబోయే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. అదేవిధంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవానికి హాజరు కావాలని అయ్యవారిపల్లి ఆలయ కమిటీ నిర్వాహకులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల జగత్ రెడ్డి ఆహ్వానించారు. విడుదల చేసిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతోపాటు మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, వంగూరు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ద్యాసాని కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, నాయకులు కాలువ గోవర్ధన్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి పీజీ సెంటర్‌లో

## ల్యాబ్ నిర్మాణం చేపట్టాలి

### జేఎన్టీయూ విసి ప్రొ॥కిషన్ కుమార్ రెడ్డి ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త:** వనపర్తి పీజీ సెంటర్లో ల్యాబ్‌ల నిర్మాణం తక్షణమే చేపట్టాలని జెఎన్టియుహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కిషన్ కుమార్ రెడ్డి ఆదేశించారు. కిషన్ కుమార్ రెడ్డిని కలిసిన పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయన వీసీ శ్రీనివాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీనివాస్ జెఎన్టియుహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి 8.9.2022 సంవత్సరమున పాలమూరు యూనివర్సిటీకి, జేఎన్టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లకు జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా వనపర్తి పిజి సెంటర్ లో భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, కంప్యూటర్ సైన్స్ లకు అవసరమగు ల్యాబ్ ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.


జేఎన్టీయూ వీసీని కలిసిన పియు విసి శ్రీనివాస్

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సబిత

**బిజినేపల్లి, మార్చి7 ప్రభాతవార్త :** మనిషి మనగడ కోసం, పురుషుడితో సమానంగా స్త్రీ అవసరాన్ని వాళ్ళ హక్కులను గుర్తుచేసుకునే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవమని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సబిత అన్నారు. బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా సదస్సు శుక్రవారం నిర్వహించారు. జడ్జి సబితా మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు సాధికా రతకు ప్రతిబింబంగా పని చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సుగుణ మహిళా ఉపాధ్యాయుల చర్చను ప్రారంభించి అనేక సందేహాలను నివృత్తి చేశారు. మహిళ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. సమావేశంలో ఎంఈఓ రఘునందన్, లక్ష్మీనారాయణ, అరవింద్, శ్రీధర్ శర్మ, రాజిరెడ్డి, నిరంజన్ యాదవ్, శివకుమార్, భాస్కరగౌడ్, శ్రీహరి, ప్రభాకర్, రామకృష్ణ, వకుల పాల్గొన్నారు

**లట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో :** శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య మాట్లాడుతూ సమాన హక్కులు, అవకాశాలు ఒక కొనసాగింపుగా మహిళలకు గౌరవం ఇచ్చే రోజు అని చెప్పారు. మహిళ ఉపాధ్యాయులు సాయి జ్యోతి, శ్రీదేవి, సునీత సన్మానించి గౌరవించుకున్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎం వరప్రసాద్, తిరుపతయ్య సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

**మద్దూర్, మార్చి 7 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యమ్మ, మణెమ్మ, సవిత, గ్రీష్మ చందన, జనార్ధన్, నసీర్, ఈశ్వరయ్య, బాలరాజ్, నవీన్, అఖిలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల, మార్చి 7 ప్రభాతవార్త :** మహారాణీ ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డా" షేక్ ఖలందర్ బాషా అధ్యక్షతన, కళాశాల ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యములో "అంతరాతీయ మహిళా దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయలను, ఎదురయ్యే ఇబ్బందులను మహిళా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఇన్చార్జి శోభారాణి కశాల ఎంపవర్మెంట్ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వరమ్మ, ఇకాక్ కోఆర్డి నేటర్ రాధిక మేడం, సత్యమ్మ, పద్మ, వినోద, రాగ, విద్యార్థినీలు పాల్గన్నారు.

## బ్యాంక్ అధికారులు సరైన భద్రత ఏర్పాటు చేసుకోవాలి

■ నారాయణ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణ పేట టౌన్, మార్చి7 ప్రభాతవార్త:** బ్యాంకు అధికారులు సరైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకుల వద్ద భద్రత పై తగిన సలహాలు భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల పలు ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి,అలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల, వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తరచుగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో దొంగతనాలు లేదా మోసాలకు గురయ్యేఅవకాశాన్ని అరికట్టేందుకు సెక్యూరిటీ అలారం వ్యవస్థ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని మరియు బ్యాంకుల వద్ద ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డ్స్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సైబర్ నేరాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేంద్రర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

**కోయిలకొండ, మార్చి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమగు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి ఆశీస్సులతో పాఠశాలలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ దస్తగిరి, మరో నాయకుడు కావలి గోపాల్‌తో కలిసి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న అప్పగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల చైర్మన్ చెన్నమ్మ, ఉపాధ్యాయినీలు ఇందిరా దేవి, ఆసియా, హరిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**వెల్దండ, మార్చి 7 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఈదమయ్య మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్‌లు పరమార్శించి బాధిత కుటుంబానికి యెన్నం భూపతి రెడ్డి రూ.5వేలు, మట్ట వెంకటయ్య గౌడు రూ.5వేలు అందించారు. అదేవిధంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి రూ.5వేలు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.8వేలను కుటుంబానికి అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

## ఏకలవ్య మోడల్ పాఠశాలను సందర్శించిన కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్

**వెల్దండ, మార్చి 7 ప్రభాతవార్త:** మండలంలోని గుండాల ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శివానంద్ బచిగుండి అకాడమీకి ఓఎస్డి రామారావు, స్పోర్ట్స్ అధికారి వీర్యానాయక్‌లు సందర్శించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. పాఠశాల రికార్డులు, గదులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు నాణ్యమైన ఆహారంఅందించాలని, ఫలితాలను సాధించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పాఠశాల పనితీరును అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సుమన్, రీనా ఉన్నారు.

## బ్రిటీషు వారినీ ఎదిరించిన రాజమాత అహల్య బాయి

**మహబూబ్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త :** డా. బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజమాత అహల్య బాయి హోల్కర్ చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి, నేటి యువ తరానికి ఆమె ఆదర్శ ప్రాయు రాలు అని డా. బీఆర్ఆర్ కళాశాల ప్రిన్సి పాల్ డా. సుకన్య అన్నారు. చరిత్ర అధ్యా పకులు రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ చరిత్రలో అతికొద్ది మంది వీరవనితల్లో అహల్య బాయి ఒకరని, ఈమె చిన్నతనంలోనే తన భర్త ఖండే రావు మరణం తర్వాత ఇండోర్‌కు మహారాణిగా నియామకమై, బ్రిటిష్ వారిని ఎదిరించి తన సామ్రాజ్యాన్ని కాపాడడమేకాక, హోల్కర్ సామ్రాజ్యాన్ని విస్తరించిన ధీరవనిత అని, ఈమె శివభక్తితో కాశిలోని విశ్వేశ్వర ఆలయాన్ని, గుజరాత్ లోని సోమనాథ్ ఆలయంను,రామేశ్వర జ్యోతిర్లింగంను పునర్ నిర్మాణం చేసిన గొప్ప హిందూ ధర్మికురాలుగా పేరు పొందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ నర్మదా, అధ్యాపకులు రాఘవేంద్ర రెడ్డి, నరసింహారావు, సతీష్ రెడ్డి, సురయ్య, జయలీల, వెంకటయ్య, రుక్యబాను,నంద కిషోర్, లత, నాగరాజు, కృష్ణవేణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాట్ల యజమానులకు అవగాహన కల్పించాలి

◆ నేడు రేపు మున్సిపల్ కార్యాలయాలు తెరిచి ఉంచాలి

◆ లేఔట్‌ల క్రమబద్ధీకరణ పై అదనపు కలెక్టర్ సురేంద్ర ప్రతాప్ సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త:** వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్ లు క్రమబద్ధీకరణ కు ఫీజు చెల్లించి ముందుకు వచ్చేలా అవగాహన కలిగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లు, రిజిస్ట్రార్,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్‌లతో ఎల్‌అర్‌ఎస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ నెలాఖరు లోగా ఎల్‌అర్‌ఎస్ దరఖాస్తు దారులు ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. నేడు,రేపు (శని,ఆదివారం) కూడా నగర పాలక సంస్థ కార్యాలయం తెరచి ఉంటుందని, దరఖాస్తు దారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్‌లు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**శ్రీరంగాపూర్, మార్చి 7 ప్రభాతవార్త:** శ్రీ శ్రీ రంగనాయక స్వామి జాతర పురస్కరించుకొని శ్రీరంగాపూర్‌హనుమాన్ యూత్ ఆధ్వ ర్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎస్పి స్టేడియంలో శ్రీరంగాపురం ప్రీమియర్ లీగ్ 14 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా శ్రీరంగా పురం మండల తహిల్దార్ మురళి గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, మాజీ ఎంపీపీ ఆర్ గాయత్రి పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, మాజీ ఉపసర్పంచ్, మొదటి బహుమతి దాత డి. శ్రీనివాసు,పిఆర్‌టియుమండలఅధ్యక్షులు వి రాజు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం గంగాధర్ యాదవ్, సంపత్ నాయుడు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు, శివరాజు, సల్లవుద్దిన్, సతీష్,టీం సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చుడండి

◆ తాగునీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, మార్చి7 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో మండలాల వారీగా త్రాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరా మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి మొత్తం డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా ప్రభావితం కాకుండా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్,ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు.ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరంతాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని, పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లను పూర్తిగా పరిశీలించి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తరచుగా లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేసిన వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అందించాలని అన్నారు.ముఖ్యమైన నీటి కొరత ఉన్న ప్రదేశాల్లో గ్రామ పంచాయతీ నిధులను వినియోగించి తక్షణ చర్యలు తీసుకోవాలని,నీటి సరఫరా కోసం అవసరమైన చోట బూస్టర్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నీటి నాణ్యతను పరీక్షించి, సరిపడా క్లోరినేషన్ నిర్వహించాలని అన్నారు. ప్రైవేట్, వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలని తెలిపారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఇంచార్జ్ డిపిఓ నాగేంద్రం, ఈ.ఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

◆ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



పరీక్షల నిర్వహణపై మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తిటౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులకు పదోతరగతి పరీక్షలనిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36పరీక్ష కేంద్రాలుఏర్పాటు చేయడం జరిగిందని,వాటిలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించవద్దని తెలిపారు.పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే ప్రధాన బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏసీజీ గణేష్,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలి

■ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మార్చి 7 ప్రభాతవార్త:** యువత చదువుతోపాటు అన్ని క్రీడలో పాల్గొనాలని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాలో సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సాయి షటిల్ బ్యాట్ మెంటన్ పోటీలకు పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. షటిల్ బ్యాడ్మింటన్ గేమ్ అంటే నాకు కూడా చాలా ఇష్టం అని, మనిషికి శక్తి ఉన్నంతవరకు ఏ క్రీడల్లో నైనా పాల్గొనవచ్చు అని అన్నారు. సమాజంలో యువకులు తప్పుదారి పట్టకుండా చదువుతోపాటు, క్రీడల్లో కూడా పాల్గొనాలి, యువత తప్పుదోవ పట్టకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంచాలన్నారు. పిల్లలు చిన్న తప్పు చేసిన ఆ భారం తల్లిదండ్రులపై పడుతుంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లలపై మంచి మార్గంలో నడిచే విధంగా పిల్లలకు సూచనలు ఇవ్వాలి. సమాజంలో యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, తల్లిదండ్రులు చూసుకోవాలని సూచించారు. ఇలాంటి షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటు చేసిన సిల్వర్‌జూబ్లీ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు ఏం. సత్యశిల రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎన్.కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏ. దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఏ రమేష్,గేమ్స్ సెక్రటరీ ఎస్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి బినరసింహ, ఎంసీ మెంబర్ తిమ్మారెడ్డి, కె. లక్ష్మికాంత్‌రెడ్డి, జి.జగదీశ్వర్ రెడ్డి,ఎం.శ్రీనివాసులు, ఎస్.రవీందర్ ,సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

## గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

గ్రంథాలయాల పట్ల విద్యార్థులను ఆకర్షింపజేసే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలి : మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జానకి

**కోయిలకొండ, మార్చి7 ప్రభాతవార్త:** మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతమైన ఇబ్రహీంనగర్ గ్రామాన్ని ఎంచుకొని అక్కడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ జానకి ఆకర్షణ సతీష్‌ను అభినందించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ జానకి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థులంతా పుస్తక పఠనం చేయాలన్నారు.గ్రంథాలయాల పట్ల విద్యార్థులను ఆకర్షింపజేసే బాధ్యతనుఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 19 గ్రంథాలయాలను ఏర్పాటు చేసిన ఆకర్షణ సతీష్ 20వ గ్రంథాలయాన్ని ఇబ్రహీం నగర్ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఆకర్షణ సతీష్‌నువిద్యార్థులు ఆదర్శంగాతీసుకొని ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కోళ్ల నరసింహులు, ఎంపీడీవో హరీశ్వర్‌రెడ్డి, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ బాలుయాదవ్, ఎంఈఓ వెంకటాజి, స్పెషల్ ఆఫీసర్ శైలశ్రీ, పంచాయతీ కార్యదర్శి ఎస్. శైలజ పాల్గొన్నారు.

## సిగ్నల్ గడ్డ రోడ్డు పనులు వేగవంతం చేయండి

■ తహసీల్దార్‌కు సిఐటియు నాయకుల వినతి



వినతి పత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**జడ్చర్ల, మార్చి 7 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో 167 జాతీయ రహదారిపై సిగ్నల్ గడ్డ ప్రాంతంలో రోడ్డు పనులు వేగవంతం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జడ్చర్ల తహసీల్దార్ నరసింగ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జడ్చర్ల పట్టణం నుండి అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి వెల్కమ్ బోర్డు నుంచి సాయినగర్ కాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులు దాదాపు రెండు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. దీంతో సిగ్నల్ గడ్డ ప్రాంతమంతా నిత్యం రాత్రింబవళ్ళు భారీ వాహనాల రాకపోకల వల్ల దుమ్ముతో నిండుకోవడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. నాసిరకం మట్టి కంకర వాడుతూ, రోజుకు 4 సార్లు క్యూరింగ్ వాటర్ చేయకుండా రోడ్డు పనులు చేపడుతున్నారనివినతిలో పేర్కొన్నారు. రోడ్డు త్వరితగతిన పూర్తి చేయని యెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు తెలుగు సత్తయ్య,బీసీ జాగృత సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయాదవ్, రజక సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు, జహంగీర్ పాష,బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, గోపాల్, సురబీ విజయ్ కుమార్, బీమ్‌రాజ్, కట్ట మురళి మహేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలి



**మక్తల్, మార్చి 7 ప్రభాతవార్త:** ఈనెల 8 నుంచి 10 వరకు రంగారెడ్డి జిల్లాలోని కోయిడలో జరిగే రాష్ట్ర స్థాయి మోంటెన్ సైక్లింగ్ పోటీల్లో నారాయణపేట జిల్లా విద్యార్థులు విశేషాలు రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని మక్తల్ ఎస్సై 2 ఆచారి, సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.గోపాలం అన్నారు. రాష్ట్ర స్థాయి మోంటెన్ సైక్లింగ్ క్రీడలకు ఎంపికైన జిల్లాకు చెందిన 40 మంది బాల బాలికలను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర స్థాయి క్రీడలకు తరలి వెళ్లేందుకుగాను కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మసీయుద్దిన్, హెడ్ కానిస్టేబుల్‌లాల్‌సింగ్, పిఈటి రమేష్ కుమార్, క్రీడాకారులు గాయత్రి, పరశురాములు, రోహిత్, అనూష, క్రీడాకారుల తల్లిదండ్రులు నర్సింలు, మధుబాబు, ఓబులేష్, జి. శివకుమార్, ఆంజనేయులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించాలి

■ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి

■ కలెక్టరేట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి7 ప్రభాతవార్త:** మహిళలకు హక్కులు, సమాన అవకాశాలు కల్పనతోనే, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిఅన్నారు. శుక్రవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత సాధించేందుకు వేగంగాచర్యలు తీసుకోవాలి అనే అంశంతో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో పని చేస్తూ మందుకు వెళుతున్నారు,ఇంకా ఇంటిలో,పని చేసే స్థలంలో వివక్షత తొలగిపోవాలని అన్నారు. ఇంటి నుండే మహిళలు ఆడ పిల్లలపట్ల వివక్షత విడనాడి మగ పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు.ఆడపిల్లలకు చదువుతో పాటు పనులు చెప్పిన విధంగానే మగ పిల్లలకు కూడా పనులు చెప్పాలని అన్నారు. ఇంట్లో పెంపకంతోనే వివక్ష లేకుండా పెరిగితే వారు మహిళలు జీవితంలోసాధికారత, నిర్ణయాధికారం వస్తుందని అన్నారు. 30 సం.లుదాటిన ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్ష లు చేయించుకోవాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మాట్లాడుతూ మహిళలహక్కులు భారత రాజ్యాంగంలో పొందుపరిచాయని తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే దేశంలో మహిళల పట్ల వివక్ష, గృహహింస,వారి పట్ల చిన్న చూపు కొనసాగుతుందనిఅన్నారు.దాన్ని ఇంటినుండి అధిగమించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళాఅధికారులు,వివిధ రంగాల్లోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి మరియు బాలికలకు కూడా ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ద్వారా సన్మానం చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ మెమోంటోలు అంద చేశారు. సమావేశంలో తొలుత జడ్చర్ల మెడికల్ ఆఫీసర్ డా. మనుప్రియ,మిడ్జిల్ మెడికల్ ఆఫీసర్ డా.శివకాంత్‌లు సి.పి.అర్ ద్వారాకార్డియాక్ అరెస్టు నుండి ప్రాణాలు ఎలా కాపాడాలి డెమో ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిరా,వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల,అంగన్వాడీ టీచర్స్,మహిళా సంఘాల సభ్యులు ,మెప్మా నుండి ఆర్పీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారుల నియామకం పట్ల హర్షం

**పెబ్బేరు, మార్చి 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గురువారం రోజు తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ 10954 గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినందుకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కి మంత్రి మండలికి ప్రత్యేకంగా వనపర్తి జిల్లా రెవెన్యూ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక జిపిఓ నియమించాలని నిర్ణయం గతంలో విఆర్ఓ,వీఆర్ఏలుగా పనిచేసిన వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్న రెవెన్యూ శాఖకు కొత్తగా నియామకాలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వానికి వనపర్తి జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షుడు లక్ష్మికాంత్, ఉపాధ్యక్షుడు రాఘవేంద్రరావు హర్షం వ్యక్తం తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**శ్రీరంగాపూర్, మార్చి7 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన అంకే శివరాజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న యోగనంద రెడ్డి మృతుని దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే తనవంతు సహాయంగా మృతుడి కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందనిప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని అభయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటిపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకె కురుమన్న నాయుడు, అంకె యాదగిరి నాయుడు, డీలర్ నరేష్ నాయుడు, సుక్యనాయక్, అంకె వీరస్వామి నాయుడు, ఎర్రగడ్డ బాలరాజు నాయుడు, అంకె చంద్ర బాబు నాయుడు, అంకె లక్ష్మయ్య, అంకె కొండన్ననాయుడు, అంకె ధర్మరాజు నాయుడు, మెకానిక్ బుచ్చన్న నాయుడు, మాందాపురం రాజు,అంకె రాములు,అంకె శేఖర్ ,అంకె వినోదం నాయుడు, పెద్ద గుణం శాంతయ్య నాయుడు నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్ల వితరణ

**కృష్ణ, మార్చి7 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సిలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు సహాయం అవసరం నిమిత్తం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామినాథ పరీక్ష ప్యాడులను వితరణ చేశారు. విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా స్వామినాథ అభిలాషించారు. విద్యార్థులకు ప్యాడ్ ను అందించిన స్వామినాథనిపాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుని సంతోషి, ఉపాధ్యాయులు నరసింహులు, నరేందర్ నరసింహులు,భారతి,సుస్మిత, రాము, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**లింగాల, మార్చి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని ఒక రోజు చేపట్టారు. కలెక్టర్లగా ఎం. దివ్య, డిఈఓగా నిఖిల్, ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మణ్‌తో పాటు మరి కొంతమంది విద్యార్థులుఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలుబిందు,అంగన్వాడి టీచర్ రాధా, రేషన్‌డీలరురాజు,మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబ్‌నగర్,మార్చి 7 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఉదయ మెమోరియల్ హై స్కూల్ లలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, పరీక్షా కేంద్రాల్లో కనీసవసతులుపరిశీలించారు.ఎలాంటిలోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని,ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు ,మొబైల్ ఫోన్‌లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.